విశాలాంధ్ర గుంటూరు జిల్లా

చెత్త సేకరణ నూరు శాతం జరగాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, అధికారులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ పొన్నూరు రోడ్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (జిటిఎస్), కోబాల్ట్ పేట, లక్ష్మీపురం, వెంకట రమణ కాలని, ఎన్.జి.ఓ.కాలని, సంగడిగుంట, పట్నం బజార్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రజారోగ్య కార్యదర్శులకు, ఇన్స్పెక్టర్లు తగు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి సచివాలయం పరిధిలో యాంటి లార్వ నివారణకు పెరి డొమిస్టిక్ ప్రాంతాల్లో స్టాక్ సొల్యూషన్ స్ప్రే, కాల్వల్లో అవసరం మేరకు ఎబెట్ ద్రావణం, బిటిఐ లిక్విడ్, బిటిఐ పౌడర్, డైఫ్లూ బెంజిరాన్ మరియు మలేరియా లార్విసైడ్ ఆయిల్, రంపపు పొట్టు, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు.

పల్సర్ ఎన్150 బైక్ విడుదల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక అమరావతి రోడ్ లోని శ్రీ సిద్ది వినాయక బజాజ్ షోరూమ్ నందు బజాజ్ ఆటో లిమిటెడ్ వారిచే తయారు చేయబడిన పల్సర్ ఎన్156 బైక్‌ను బుధవారం మార్కెట్లో లాంచనంగా విడుదల చేయడమైనది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్‌కే కరీం బైక్‌ను విడుదల చేశారు. జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్సర్ ఎన్156 బైక్ ఎక్స్ షోరూం ధర రూ.1,17,798లతో విడుదలై, వైట్, రెడ్, బ్లాక్ కలర్‌లతో పొంద పచ్చిన ఐదు గేర్లతో తయారు చేయబడినది చెప్పారు. దసరా పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటించడం జరిగిందని తెలిపారు. గుంటూరు, పరిసర ప్రాంత ప్రజానికం బైకును కొనుగోలు చేసి ఆఫర్ పొందవలసిందిగా కోరారు. టీం లీడర్ యోగి, షో రూమ్ ఇంచార్జ్ బాలకృష్ణ పాల్గొన్నారు.

రెండు ఎకరాల మిరపనారును ధ్వంసం చేసిన దుండగులు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో రెండు ఎకరాల్లో వేసిన మిరపనారును గత మంగళవారం అర్ధరాత్రి దుండగులు ట్రాక్టర్‌తో దున్ని ధ్వంసం చేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన ముళ్ల సైదమ్మ ఇటీవల తన రెండు ఎకరాల పొలంలో మిరపనారు వేసుకుంది. బుధవారం ఉదయం సైదమ్మ తన కుమారుడుతో కలిసి పొలం పనులు చేసుకునేందుకు రాగా మిరపనారు ధ్వంసం చేసి ఉంది. దుండగులు పొలాన్ని అర్ధరాత్రి ట్రాక్టర్‌తో దున్నేసి పరారయ్యారని భాదితులు వాపోయారు. సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని, అధికారులు న్యాయం చేయాలని కోరారు.

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

విశాలాంధ్ర - మంగళగిరి: భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని శ్రీనివాస్ మహల్ పడమర వైపు భాగంలో ఉన్న కుటుంబంలో జరిగింది. ఈ సంఘటన జరిగిన ప్రాంతాన్ని పట్టణ పోలీసులు సందర్శించి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన కే ఆనంద బాబుకు, పెదకాకాని గ్రామానికి చెందిన అర్చనతో 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా మంగళగిరి పట్టణంలో నివాసం ఉంటున్నారు. భర్త ఆనందబాబు కార్పెంటర్‌గా పని చేస్తూ ఉన్నారు. భార్య అర్చన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు అని తెలిపారు. కుటుంబ కలహాలు నేపథ్యంలో ఇంట్లోనే భార్య అర్చనాను చంపి, తాను ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇద్దరు కుమార్తెలు గలరు. అయితే వాస్తవాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సక్రమంగా నిర్వహించాలి

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజలకు ఇంటి ముంగిటకే మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖాధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, యంపీడీఓలు, తహశీల్దార్లు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ముగిసే వరకు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గ్రామీణ ప్రాంతాల్లో యంపీడీఓలు, తహశీల్దార్లు అక్కడే వుండి బాధ్యతగా ఏర్పాట్లను పర్యవేక్షిం చాలన్నారు. వైద్య శిబిరాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా డాక్టర్ల కన్సల్టేషన్, రిజిస్ట్రేషన్, ఫార్మసీ, ల్యాబ్ టెస్ట్ విభాగాల వద్ద రద్దీ లేకుండా క్రమ పద్ధతిలో ప్రజలను పంపించేలా సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సహాయంతో చర్యలు తీసుకోవాలన్నారు. కంటి పరీక్షల వద్ద వైద్యులు సూచించిన విధంగా ఏర్పాటు చేయాలన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

పావులూరి హనుమంతరావు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విశ్వబ్రాహ్మణుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు. గత 30వ తేదీన జరిగిన విశ్వబ్రాహ్మణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ సమావేశంలో చర్చించి ఆమోదించిన ప్రధాన అంశాలను సజ్జల రామకృష్ణారెడ్డి కి బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి వివరించారు. సజ్జలను సత్కరించి విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ప్రభుత్వ అధికారికంగా నిర్వహించటం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికి అందించాలి

విశాలాంధ్ర-రెంటచింతల : పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వపథకాలు ప్రతిఒక్క నిరుపేదకు అందించాలనే ఉద్దేశంతోనే గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమన్ని ఏర్పాటు చేయటం జరిగిందని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం రెంటచింతల గ్రామంలో 8వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి విచ్చేసిన పీఆర్కేకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడమే కాక తక్షణ పరిష్కారం దిశగా అడుగులు వేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, పూజల రామయ్య, పేర్ల ముత్తయ్య, పాముల సంపూర్ణమ్మ, అల్లం ప్రతాప్ రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, బద్దూరి బ్రహ్మారెడ్డి, పులి ఓబుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్ పాలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తున్నదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలు, ప్రతిపక్షాలు స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని కోల్పోయారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. జిల్లా కాపు నాయకురాలు గంటా మౌనిక మాట్లాడుతూ టీడీపీ, జనసేన పొత్తుతో రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ భూస్థాపితం అవటం ఖాయమని అన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. 'బాబుతో-నేను' పేరుతో నియోజకవర్గ ఐటీడీపీ, మంగళగిరి పట్టణ 27వ వార్డు తెలుగు మహిళల ఆధ్వర్యంలో బుధవారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్ధసారథి దీక్షను ప్రారంభించారు. గుంటూరు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి జెట్టి రేణుక, పలువురు ముస్లిం సోదరులు, చినకాకాని నుంచి పెద్దఎత్తున మహిళలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సాయంత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్షలో కూర్చున్న వారిలో నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ అబ్దుల్ కరీమ్, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి వినుకొండ నవీన్, దుగ్గిరాల మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ నన్నెపాగ అశోక్, మంగళగిరి పట్టణ ఐటీడీపీ కోఆర్డినేటర్ వంగర హనుమాన్, టీడీపీ సీనియర్ మహిళ నాయకులు మన్నెం అనిత తదితరులు పాల్గొన్నారు.

అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పుట్టినరోజు వారోత్సవాలు గుంటూరులో ఒక పర్వదినంలా కొనసాగుతున్నాయి. కార్యకర్తల కోలాహలం, అభిమానుల ఆనందోత్సాహాల నడుమ గుంటూరులోని పలు ప్రాంతాలలో బుధవారం వినూత్న సేవా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి, గుంటూరు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నూనె ఉమామహేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో భవానీనగర్‌లోని మదరసాలో లేళ్ళ అప్పిరెడ్డి ఆయురారోగ్యాలను కోరుతూ మత పెద్దలు దువా చేశారు. రెడ్డిపాలెంలోని మానవతా సేవా సమితి ఆశ్రమంలో వైసీపీ నేతలు ఆలా కిరణ్, కాటూరి విజయ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానంతో పాటు కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమం, అలాగే ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గనిక ఝాన్సీ ఆధ్వర్యంలో బుధవారం కార్మికులకు బట్టలు పంపిణీ, ఏఆర్ యూఆర్ యూత్ నేతలు ఆజమ్ మాలిక్, చట్లా కోటిల ఆధ్వర్యంలో స్థానిక సుగాలీ కాలనీలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, మార్కెట్ బాబు, షేక్ రోషన్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సస్పెండ్ కాబడిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన ఏపీ జీఈఏ జిల్లా నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరపాలక సంస్థలో పని చేస్తూ సస్పెండ్ కాబడిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా నాయకులు మున్సిపల్ కమిషనర్ చేకూరి కీర్తికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఏపీ జీఈఎ జిల్లా నాయకులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను సస్పెన్షన్ చేసి ఇప్పటికి 7 నెలలు అయినప్పటికీ తిరిగి విధుల్లోకి తీసుకోలేదని గుర్తు చేశారు. స్పందించిన కమిషనర్ కీర్తి చేకూరి సస్పెన్షన్‌కు గురికాబడిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి పాల్గొన్నారు.

బాలికను హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చిత్తూరు జిల్లాకు చెందిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను కిరాతంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం అన్నారు. మంగళవారం స్థానిక హిందూ కళాశాల కూడలిలోని జ్యోతిరావుపులే విగ్రహం నుంచి లాడ్జికూడలిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలిక మృతిని వ్యతిరేకిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యేసురత్నం, మాట్లాడుతూ మైనర్ బాలిక మృతిపై ఇప్పటికే అక్కడి కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలతో మాట్లాడానని, త్వరితగతిన బాలికను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎంతో సాంకేతికత అభివృద్ధి చెందినా అక్కడి పోలీసులు నిందితులను గుర్తించలేక పోయారని అసహనం వ్యక్తం చేశారు. వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ బాలిక మృతిపై కనీసం మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందించ పోవటం దారుణమన్నారు. బతికి ఉన్న మనుషులపై వ్యాఖ్యలు చేస్తే మీడియా ముందు వచ్చి ప్రగల్భాలు పలికే పద్మా వడ్డెర బాలిక మృతిపై ఎందుకు స్పందించ లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ బాలిక హత్య కేసు విషయంపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ అధ్య క్షుడు వల్లెపు ముసలయ్య, తన్నీరు నరసింహారావు, తురకా శ్రీనుబాబు, తురగా రామారావు, మల్లె ఈశ్వ రరావు, పాల్గొన్నారు.

టీడీపీ దీక్షా శిబిరానికి మద్దతు

విశాలాంధ్ర - తెనాలి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 22వ రోజు రిలే నిరాహార దీక్షలు. ఏఐయస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అందరూ కలిసి నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్రంలో నిర్బంద పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి సంకెళ్ళను వేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఉంటే పోలీసులు అడ్డుకుంటు అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఎఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం అధికారం రాకముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని విద్యార్థులకు హామి ఇచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. మహిళలకు, పేద ప్రజలకు భద్రత లేదని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, కుంభ రవితేజ, రాజేష్, సాయి, గందు శివ, తేజ, వివేక్, శ్రీను, సంజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్త్యాలరాజా 106 జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్(ముక్త్యాల రాజా) 106వ జయంతి వేడుకలు విజయపురిసౌత్‌లో బుధవారం కేసీపీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్‌లోని కేసీపీ పార్కు సెంటర్‌లో ముక్త్యాలరాజా విగ్రహానికి మాచర్ల కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసీపీ జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించటానికి ముక్త్యాలరాజు మూల పురుషుడన్నారు. ఆయన సొంత నిధులను ఖర్చు పెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమూనాలను తయారు చేయించారన్నారు. ఆ రోజుల్లో డాక్టర్ ఖోస్లా కమిటి సాగర్ వచ్చినప్పుడు ఈ ప్రాంత ప్రజలను సంఘటిత పరిచి ఇక్కడి అటవీ ప్రాంతంలో రోడ్డు మార్గాన్ని ఎంతో వ్యయప్రయాసాలకోర్చి నిర్మించారన్నారు. ఖోస్లా కమిటికి సాగర్ ప్రాజెక్టు నిర్మించటం వలన గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతుల పంటపొలాలు సస్యశ్యామలమవుతాయని తెలియజెప్పి ప్రాజెక్టు కట్టేందుకు అనుమతులు వచ్చేలా కృషి చేసిన ఘనత ఆయనదన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు రామ కోటేశ్వరరావు, ఆనంద్ రెడ్డి, ఏజీఎంలు వెంకటేశ్వరరావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ మేనేజర్‌లు శేషంరాజు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అదిశేషు, పనీంద్ర, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చట్టాలకు అనుగుణంగా పాలన సాగాలి

రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వాలు చట్టాలకు అనుగుణంగా పాలన చేయాలని రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ముఖ్య కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ అన్నారు. చట్టాలను అతిక్రమిస్తే కోర్టుల ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. బృందావన్ గార్డెన్స్ సత్యా ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో బుధవారం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాళహస్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశములో నిమ్మగడ్డ మాట్లాడారు. ప్రభుత్వాల పాలనపై ప్రజలు దృష్టి పెట్టాలని, మౌలిక వసతులను మెరుగుపరచి జిల్లా అభివృద్ధికి ప్రజలు, ప్రభుత్వాలు ఐకమత్యంగా పనిచేస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ నాగేశ్వరరావు, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, ఏపీ కాటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గోరంట్ల పున్నయ్య చౌదరిలు మాట్లాడారు. తొలుత నిమ్మగడ్డను కాళహస్తి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. సత్యా ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ద్వారా సుమారు వెయ్యి మంది యువతకు ఉపాధి కల్పిస్తున్న సత్యనారాయణను నిమ్మగడ్డ అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, పొగాకు బోర్డు విశ్రాంత అధికారి పావులూరి రమేశ్, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాసరావు, విశ్రాంత లెక్చరర్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-రెంటచింతల : గురజాల-రెంటచింతల మార్గమధ్యలో ఆదివారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఘటనా వివరాలిలా ఉన్నాయి. దాచేపల్లి మండలం సారంగపల్లెకు చెందిన తోటపాటి అదినారాయణ(40) మండలంలోని జెట్టిపాలెం మైసమ్మ తల్లి ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.30 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ద్విచక్రవాహనంపై దాచేపల్లి వెళ్లుతున్న ఆదినారాయణను రెంటచింతల సమీపంలో ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. వీరికి భార్య అంజలి చిన్నారులు నవ్య, దివ్య సంతానం ఉన్నారు.

CHANGE OF NAME

YOHAN GIE (Old Name)S/o CHENNAIAH 4-668/B 16, John Hospar Colony, 6th line, Pedakakani Guntur 522509, ANDHRA PRADESH. INDIA Changing my name from GIE YOHAN (old name)to GAI YOHAN(New Name) Hence forth I am being called as GAI YOHAN S/o. Chennaiah for all purpose

ప్రకటన

మా క్లయింట్స్ గుంటూరుజిల్లా, మెల్లెంపూడి గ్రామ కాపురస్తులు ఆరుమళ్ళ అప్పిరెడ్డి గారి కుమారులు 1) ఆరుమళ్ళ శ్రీనివాసరెడ్డి, 2) ఆరుమళ్ళ వేణుగోపాలరెడ్డి గార్ల సంజాయిషీ పొంది తెలియజేయునది.

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి మా క్లయింటులకు వారి తండ్రిగారైన ఆరుమళ్ళ అప్పిరెడ్డి ది. 16-2-2022వ తేదీన వ్రాసిన వీలునామా ద్వారా సంక్రమించినది. సదరు వీలునామా అదేరోజున మంగళగిరి జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దస్తావేజు నెం. 27/2022 రుగా రిజిస్టరు కాబడియున్నది. దరిమిలా ది. 26-6-2022వ తేదీన మా క్లయింట్స్ తండ్రిగారైన ఆరుమళ్ళ అప్పిరెడ్డి గారు మరణించినారు. వీరి మరణానంతరం షెడ్యూలాస్థిని మా క్లయింట్స్ స్వాధీన పరచుకొని సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారనియు, అది అట్లుంగా సదరు ఆస్తిని పట్టాదారు పాసుబుక్ భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ సందు పేరు మార్పు చేయుటకు అర్జీ నెం. FPLM 71110011667 & FPLM 71110011668 ద్వారా సంబంధిత అధికారి ముందు అర్జీ దాఖలు పరిచినారు. కావున సదరు ఆస్తిపై పట్టాదారు పాస్‌బుక్, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్ ల్యాండ్ అడంగల్ నమోదు విషయమై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో నాకు గానీ, మా క్లయింట్స్‌కు గానీ రిజిష్టరు పోస్టు ద్వారా తెలియపరచగలరు. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదాంశమైనది అని భావించబడును. దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు సదరు ఆస్తిని గానీ, మా క్లయింట్స్‌ని గాని బాధ్యులను చేయజాలవని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్

1వ అయిటమ్ : గుంటూరు డి. మంగళగిరి సబ్ డి. ఇలాకా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామపంచాయితీ ఏరియాలో చేరిన గుండిమెడ గ్రామం తాలూకు సర్వే నెం. 297బి దాఖలా యు. 0-77 సెంట్లు భూమికి హద్దులు :
తూర్పు :లిం.6.0లు జాయింటు మొటకాలువ హద్దు
దక్షిణం : లిం.9.0లు వెడల్పు గల జాయింట్ నడవి కొంతవరకు బావి మరియు లిం. 6.0లు మొటకాలువ కొంతవరకు హద్దు.
పడమర : కొల్లి శ్రీనివాసరెడ్డి గారి భూమి హద్దు
ఉత్తరం : నేను సర్వే నెం.296లో కొన్న యు.0.13 1/2 సెంట్లు భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య యు.0.77 సెంట్లు లేక హె 0.308 భూమిన్నీ.

2వ అయిటమ్ : గుంటూరు డి. మంగళగిరి సబ్ డి. ఇలాకా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామపంచాయితీ ఏరియాలో చేరిన గుండిమెడ గ్రామం తాలూకు సర్వే నెం. 296బి దాఖలా యు.0.49 1/2 సెంట్లు భూమికి హద్దులు :
తూర్పు : లిం.6.0లు జాయింటు మొటకాలువ హద్దు
దక్షిణం : 1వ ఐటమ్ ఆస్తి కొంత వరకు, కొల్లి శ్రీనివాసరెడ్డి గారి భూమి కొంత వరకు హద్దు
పడమర : బకింగ్‌హాం కెనాల్ కాలువ కట్ట మరియు జంగా శ్రీధర్ రెడ్డిగారి సపోటా తోట హద్దు.
ఉత్తరం : జంగా శ్రీధర్‌రెడ్డి వగైరా భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య యు.0.49 1/2 సెంట్లు లేక హె 0-19.8 ల భూమిన్నీ, ...1,2 అయిటమ్‌లు కలిపి ఏకఖండముగా వున్న యు.1.26 1/2 సెంట్లు శేరీ మెరక భూమి.

ఇట్లు
మేడసాని వెంకటేశ్వరరావు
నోటరీ / అడ్వొకేటు,
40-11-13, ఎన్‌టిఆర్ సర్కిల్,
పటమట, విజయవాడ.
సెల్ : 94408 48222.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన, గుంటూరు సిటీ, అమరావతి రోడ్, సాకేతపురం, డోర్ నెం:4-8-335 కాపురస్తుడు **కాలువ సురేష్, S/o. సాంబయ్య గారి సూచనల** మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా,

నా క్లయింటు పేరుతో : 04-06-2015న విక్రయ దస్తావేజు నెం: 7991 / 2015 రుగా యస్.ఆర్.ఒ. నరసరావుపేట, ద్వారా గుంటూరు జిల్లా, నరసరావు పేట సబ్.డి., రొంపిచర్ల మండలం, అన్నవరం గ్రామ డి.నెం:188/6లో య.0-50సెంట్లు భూమిని కొనుగోలు చేసినారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం: 7991 / 2015, మరికొన్ని డాక్యుమెంట్లును తీసుకొని ది:01-10-2023న ఉ.గం.10-00లకు తన ఇంటినుండి గుంటూరు సిటీలోని అరండల్‌పేట 9వలైనులో జిరాక్స్ నిమిత్తము బైకుపై వెళ్ళుచుండగా దస్తావేజు గల కవరు మార్గమధ్యమున జారి పడిపోయినది. సదరు దస్తావేజు కోసం వచ్చిన దారిలో, ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరక లేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకోను చట్టపరమైన సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

చాగంటి రఘురామిరెడ్డి, అడ్వకేట్,
7/4 అరండల్ పేట, గుంటూరు,
సెల్: 9848365050

बैंक ऑफ इंडिया / బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ డిపార్ట్‌మెంట్
10-1-1199/2, PTI బిల్డింగ్, 2వఅంతస్తు, A.C. గార్డ్స్, హైదరాబాద్-500 004.
ఫోన్: 040-23322861, 23315574,
ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

SARFAESI చట్టం, 2002 మరియు దాని క్రింద ఏర్పరచిన నియమాల క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టబడి/చార్జ్ చేయబడి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా / భౌతికంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ వివరించిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి బకాయి ఉన్న మరియు రాబట్టుకొనవలసిన ప్రతి ఖాతాలో తెలిపిన విధంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ బకాయిల రికవరీ కొరకు **"ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా", "అక్కడ ఎలా ఉందో ఆ విధంగా" మరియు "అక్కడ ఏముందో ఆ ప్రకారంగా"** ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి దిగువ వివరించిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క న్యాయవారసులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినది. ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తుల వివరాలు దిగువ ఇవ్వబడినవి: సదరు వేలం ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా జరుగుతుంది.

అమ్మకం తేది మరియు సమయం: 25-10-2023న ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం. వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు అపరిమిత పొడిగింపులతో)

1) బిడ్ నందు పాల్గొనుటకు ఏవేని విచారణల కొరకు మరియు దీనికి సంబంధించి అన్ని ఇతర అంశాల కొరకు (నియమ నిబంధనలలో వివరించిన విధంగా దాఖలు చేసిన వారి ఆన్‌లైన్ బిడ్ మినహాయించి) లేదా ఏదేని ఆస్తి యొక్క కొనుగోలుకు సంబంధించి ఏవేని ఇతర విచారణ కొరకు ప్రతి ఖాతాకు విడిగా ఇచ్చిన సంప్రదించుటకు వివరాలతో దిగువ తెలిపిన బ్యాంక్ యొక్క సంబంధిత శాఖను లేదా రికవరీ శాఖను సంప్రదించవలసిందిగా సాధారణ ప్రజలను మరియు ఆసక్తి గల కొనుగోలుదారుల్ని కోరడమైనది. 2) దీనికి సంబంధించి ఎవరైనా మూడవ పార్టీతో లేదా థర్డ్ పార్టీలకు ఏవేని చెల్లింపుల కొరకు సాధారణ ప్రజలు, ఆసక్తిగల కొనుగోలుదారుల యొక్క ఏదేని చర్య/లావాదేవీల కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు జవాబుదారీ కాదని సాధారణ ప్రజలు / ఆసక్తిగల కొనుగోలుదారులను హెచ్చరించడమైనది. తమ రిస్క్ మరియు జవాబుదారీ వద్ద వారు ఆ విధంగా చేసుకోగలరు 3) బ్యాంకుకు ఆస్తి యొక్క సఫలీకృత బిడ్డరు ద్వారా చెల్లించబడు పూర్తి మొత్తం బిడ్డింగ్ ప్రాసెస్ నందు కోట్ చెయ్యబడు వారి అంతిమ బిడ్ మొత్తం మాత్రమే అని కూడా తెలియజేయడమైనది (నియమ నిబంధనల ప్రకారం) ప్లస్ వర్తించబడు పన్నులు (విక్రయ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తం స్టాంప్ డ్యూటీ, చార్జీలు/ఫీజులు విడిగా బిడ్డరు మాత్రమే భరించాలి). 4) ఏ ఎస్ఆర్ఓ వద్ద అయినా ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ యొక్క ఏదేని నిషేధం గురించి బ్యాంక్కు తెలియదు కావున ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ను సంబంధించి కొనుగోలుదారులు తమ సొంత విచారణలు జరుపుకుని, సంతృప్తి చెందగలరు.

క్రమ సంఖ్య	శాఖ పేరు, రుణగ్రహీతలు/హామీదారులు/ రుణగ్రహీతలు & హామీదారుల న్యాయ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తం బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13 (2) క్రింద), స్వాధీనతా తేది (సెక్షన్ 13 (4) క్రింద)
1)	హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్: రుణగ్రహీత(లు):- 1.ఎం/ఎస్ ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ 8-3-1021, ఫ్లాట్ నెం.24, కృష్ణ విహార్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లేన్ పక్కన, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. 2.ఎం/ఎస్ ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, 413, అన్నపూర్ణ బ్లాక్, ఆదిత్య ఎన్‌క్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ 500038. 3.ఎం/ఎస్ ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్లాట్ నెం. 614, అన్నపూర్ణ బ్లాక్,ఆదిత్య ఎన్‌క్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500038. 4.ఎం/ఎస్ ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ 304, విజయదుర్గా అపార్ట్‌మెంట్స్, ధర్మారం రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016. 5. శ్రీ .కొమ్మినేని ప్రవీణ్ కుమార్ తండ్రి .కొమ్మినేని వెంకట రమణప్ప ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్లాట్ నెం 17, ఎల్‌హెచ్ 102, ల్యాంకో హిల్స్, మణికొండ, హైదరాబాద్- 500089. 6. శ్రీ .కొమ్మినేని ప్రవీణ్ కుమార్ తండ్రి కొమ్మినేని వెంకట రమణప్ప ఫ్లాట్ నెం 201, శ్రీ నిలయ ఆసియన్ మేనర్, రోడ్ నెం 2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 7. శ్రీ పోలూర్ ఉత్తర్‌రెడ్డి తండ్రి శ్రీ పోలూర్ నారాయణరెడ్డి, ఎం/ఎస్ ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం: 307, వెంకటేశ్వర ఆర్కేడ్, పవర్ నగర్, మూసాపేట్, హైదరాబాద్-500018. 8. శ్రీ పోలూరు ఉత్తర్ రెడ్డి తండ్రి శ్రీ పోలూర్ నారాయణ రెడ్డి ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆ49/ఏ, సుందర్‌నగర్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038. 9.శ్రీ శ్రీకాకొల్లు వెంకటాచలం తండ్రి శ్రీకాకొల్లు వీరా, ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ 8-3-981/1,3,4, ఫ్లాట్ నెం 308,వాసవి భవన అపార్ట్‌మెంట్స్, శ్రీ నగర్ కాలనీ, అమీర్‌పేట్, కంట్రీ ఓవెన్ బేకరీ పక్క లేన్, హైదరాబాద్-500073. బకాయి మొత్తం: రూ.1,02,53,591.97 + వ్యయాలు, ఖర్చులు మొదలైనవాటితో కలిపి 22-12-2021 నుండి 1.85% వడ్డీ రేటు వద్ద. నెలవాయిదాలు. డిమాండు నోటీసు తేదీ: 08-02-2022, స్వాధీనత తేదీ: 27-04-2022. సంప్రదించు నెం. 040-23202016, 23203478, 23200365
	ఆస్తి-1: విక్రయ దస్తావేజు నం: 3454/2017 తేదీ: 21 జూన్, ఎస్ఆర్ఓ: నల్లపాడు. 120 చదరపు అడుగుల ఒక కారు పార్కింగ్ (ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది) పైన పేర్కొన్న వాటా భూమి కొరకు నిర్మించినదైన 1550 చదరపు అడుగులు (ఉమ్మడి ప్రదేశాలు సహా) నిర్మిత ప్రదేశంకో "లక్ష్మీనివాస్" లోని రెండవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నం: 211తోపాటు కింద ప్రస్తావించిన షెడ్యూల్ "ఏ" స్థలం లో 2525.65 చదరపు గజాలు లేదా 2110.83 చదరపు మీటర్లు (మొత్తం విస్తీర్ణం 2600 చదరపు గజాలు లేదా 2173 చదరపు మీటర్లు నుంచి రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 62.17 చదరపు మీటర్లు బహుమతి గా ఇచ్చిన తర్వాత నికర ప్రదేశం) మొత్తం విస్తీర్ణంలో 54 చదరపు గజాల కొలత అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఈ సరిహద్దుల పరిధిలో ఒక కారు పార్కింగ్‌తో సహా అన్ని అనుభవ మరియు తత్సంబంధ సామాను యొక్క ఉమ్మడి మరియు జాయింట్ హక్కులతో పాటు పైన పేర్కొన్న "లక్ష్మీ నివాస్"లోని రెండవ అంతస్తులో పూర్తయిన ఫ్లాట్ నం.211 **Property ID: BKID000860000007 | Google PIN: 16.310406, 80.408032**
	స్వాధీనత రకం: లాంఛనప్రాయం; రిజర్వు ధర: రూ. 44.10 లక్షలు; బయానా: రూ. 4.50లక్షలు; బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.25 లక్షలు
	ఆస్తి-2: విక్రయ దస్తావేజు నం: 3452/2017 తేదీ: 21 జూన్, ఎస్ఆర్ఓ: నల్లపాడు. 120 చదరపు అడుగుల ఒక కారు పార్కింగ్ (ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది) పైన పేర్కొన్న వాటా భూమి కొరకు నిర్మించినదైన 1550 చదరపు అడుగులు (ఉమ్మడి ప్రదేశాలు సహా) నిర్మిత ప్రదేశంతో "లక్ష్మీనివాస్" లోని మూడవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నం: 311 తోపాటు కింద ప్రస్తావించిన షెడ్యూల్ "ఏ" స్థలం లో 2525.65 చదరపు గజాలు లేదా 2110.83 చదరపు మీటర్లు (మొత్తం విస్తీర్ణం 2600 చదరపు గజాలు లేదా 2173 చదరపు మీటర్లు నుంచి రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 62.17 చదరపు మీటర్లు బహుమతి గా ఇచ్చిన తర్వాత నికర ప్రదేశం) మొత్తం విస్తీర్ణంలో 54 చదరపు గజాల కొలత అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఈ సరిహద్దుల పరిధిలో ఒక కారు పార్కింగ్‌తో సహా అన్ని అనుభవ మరియు తత్సంబంధ సామాను యొక్క ఉమ్మడి మరియు జాయింట్ హక్కులతో పాటు పైన పేర్కొన్న "లక్ష్మీ నివాస్"లోని మూడవ అంతస్తులో పూర్తయిన ఫ్లాట్ నం.311 **Property ID: BKID000860000008 | Google PIN: 16.310406, 80.408032**
	స్వాధీనత రకం: లాంఛనప్రాయం; రిజర్వు ధర: రూ. 44.10 లక్షలు; బయానా: రూ. 4.50లక్షలు; బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.25 లక్షలు
	ఆస్తి-3: విక్రయ దస్తావేజు నం: 3453/2017 తేదీ: 21 జూన్, ఎస్ఆర్ఓ: నల్లపాడు. 120 చదరపు అడుగుల ఒక కారు పార్కింగ్ (ఎం/ఎస్. ప్రియస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది) పైన పేర్కొన్న వాటా భూమి కొరకు నిర్మించినదైన 1550 చదరపు అడుగులు (ఉమ్మడి ప్రదేశాలు సహా) నిర్మిత ప్రదేశంతో "లక్ష్మీనివాస్" లోని ఐదవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నం: 511 తోపాటు కింద ప్రస్తావించిన షెడ్యూల్ "ఏ" స్థలం లో 2525.65 చదరపు గజాలు లేదా 2110.83 చదరపు మీటర్లు (మొత్తం విస్తీర్ణం 2600 చదరపు గజాలు లేదా 2173 చదరపు మీటర్లు నుంచి రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 62.17 చదరపు మీటర్లు బహుమతి గా ఇచ్చిన తర్వాత నికర ప్రదేశం) మొత్తం విస్తీర్ణంలో 54 చదరపు గజాల కొలత అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఈ సరిహద్దుల పరిధిలో ఒక కారు పార్కింగ్‌తో సహా అన్ని అనుభవ మరియు తత్సంబంధ సామాను యొక్క ఉమ్మడి మరియు జాయింట్ హక్కులతో పాటు పైన పేర్కొన్న "లక్ష్మీ నివాస్"లోని ఐదవ అంతస్తులో పూర్తయిన ఫ్లాట్ నం.511 **Property ID: BKID000860000009 | Google PIN: 16.310406, 80.408032**
	స్వాధీనత రకం: లాంఛనప్రాయం; రిజర్వు ధర: రూ. 44.10 లక్షలు; బయానా: రూ. 4.50లక్షలు; బిడ్ పెంపుదల మొత్తం: రూ.0.25 లక్షలు
	మొత్తం స్థలం యొక్క షెడ్యూలు ("షెడ్యూల్-ఏ"): గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నల్లపాడు గ్రామ డి.నం.223 నందు ఉన్న పై మూడు ఫ్లాట్ల విస్తీర్ణం మొత్తం ఎసి.8-30 సెంట్ల నుంచి 2525.65 చదరపు గజాలు లేదా 2110.83 చదరపు మీటర్లు (మొత్తం విస్తీర్ణం 2600 చదరపు గజాలు లేదా 2173 చదరపు మీటర్లు నుంచి రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 62.17 చదరపు మీటర్లు బహుమతి గా ఇచ్చిన తర్వాత నికర ప్రదేశం) హద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్తి, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఉదుముల వెంకటరెడ్డి ఆస్తి. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ మరియు తత్సంబంధ సామాను యొక్క ఉమ్మడి మరియు జాయింట్ హక్కులతో పాటు 2525.65 చదరపు గజాలు లేదా 2110.83 చదరపు మీటర్లు (మొత్తం విస్తీర్ణం 2600 చదరపు గజాలు లేదా 2173 చదరపు మీటర్లు నుంచి రోడ్డు విస్తరణ కొరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 62.17 చదరపు మీటర్లు బహుమతి గా ఇచ్చిన తర్వాత నికర ప్రదేశం) గమనిక: ఈ విక్రయం డిఆర్‌టి -I, హైదరాబాద్ ముందు దాఖలైన ఎస్ఏ నం.146/2022 తీర్పునకు లోబడి ఉండును.

నియమ నిబంధనలు: 1) ఆస్తి వివరాలను చూసేందుకు %https://ibapi.in/sale_info_Home.aspx దర్శించండి. 2) వేలం అమ్మకం/బిడ్డింగ్ వెబ్సైట్: https://www.mstcecommerce.com ద్వారా "ఆన్లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ప్రక్రియ ద్వారా మాత్రమే నిర్వహించబడును. 3) కాబోరు బిడ్డర్లు పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp వద్ద తమ పేర్లను ఒక సారి నమోదుచేసుకొని యూజర్ %ఐడి% మరియు పాస్వర్డ్ పొందగలరు. దీనివలన వారు సదరు పోర్టల్పై ఆన్లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అనుమతించబడతారు. బయానాను తమ %మీరాజ% గ్లోబల్ %ఈవీల% వాలెట్ డిపాజిట్ చేయాలి. 4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్లైన్ విధానం ద్వారా దాఖలు చేయాలి మరియు బిడ్డరు ఇ-వేలంలో పాల్గొనుటకు బయానా నిమిత్తం తమ వాలెట్లో తగినంత బ్యాలెన్సు కలిగి ఉండాలి. 5) కాబోరు బిడ్డర్లు ఇ-వేలంలో నమోదు మరియు పాల్గొనుట కోసం చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ %ఎ% మొబైల్ నంబరు కలిగి ఉండాలి. 6) బిడ్డర్లు ఇ-వేలం అమ్మకంలో పాల్గొనదానికి తమ బిడ్లు దాఖలు చేసే ముందు ఇ-వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం మా వెబ్: https://www.bankofindia.co.in చూడవలసిందిగా సూచించడమైనది. 7) అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్సైట్: https://www.bankofindia.co.in లో ఏర్పాటు చేసిన వివరమైన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. 8) సంబంధిత శాఖ యొక్క ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరాలు కూడా పైన తెలుపబడినవి. 9) కొనుగోలుదారులకు అమ్మకం క్రింద ఏవేని భూముల భౌతిక స్వాధీనత అందజేయుట లేదా పరిహద్దులు నిర్ణయించుటకు బ్యాంక్ బాధ్యత వహించదు. గమనిక: గెలుపొందిన బిడ్డర్లు బయానాతో కలిపి అమ్మకం ధరలో 25% అమ్మకం జరిగిన అదే రోజున లేదా మరుసటి పని రోజులోగా సందర్భాన్నిబట్టి చెల్లించాలి మరియు అమ్మకం ధరలో మిగిలిన మొత్తం వారికి అమ్మకం అంగీకారం/నిర్ధారణ తెలిపిన 15 రోజుల్లోగా చెల్లించాలి.

గమనిక: విజయవంతమైన బిడ్డర్లు ఇఎండితో సహా అమ్మకం ధరలో 25% అమ్మకం జరిగిన అదే రోజున లేదా తదుపరి పని దినం కంటే తర్వాత కాకుండా చెల్లించాలి. సందర్భానుసారంగా మరియు అంగీకారం పొందిన / విక్రయం నిర్ధారణ అయిన 15 రోజులలోపు అమ్మకపు ధరలో మిగిలిన మొత్తాన్ని చెల్లించవలెను.

తేదీ: 04-10-2023, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాజుపాలెం : మండలంలో బుధవారం జగనన్నకు చెబుతాం... జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కలిసి చేపట్టిన పనులను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజల నుంచి అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 32 మంది అర్జీలు అందించారు. వాటిని జిల్లా కలెక్టర్ స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు అందించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ బేగం, స్పెషల్ ఆఫీసర్ అరుణ, జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలతో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు

విశాలాంధ్ర - వినుకొండ : గుడ్ షెఫర్డ్ పాఠశాలలో విద్యార్థుల కొరకు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ జి ఇన్నా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడలైనటువంటి ఆర్చరీ, స్కేటింగ్, రైఫిల్ షూటింగ్ లాంటి క్రీడలను కూడా విద్యార్థులు ముంగిటకు తీసుకు వచ్చామన్నారు. అంతేకాకుండా ఇటీవల విద్యార్థుల కొరకు పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినటువంటి బాస్కెట్ బాల్ క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల కొరకు అన్ని వసతులు ఉన్నత ప్రమాణాలతో పాఠశాలను తీర్చిదిద్దుతున్న టువంటి యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు అభినందిస్తున్నారు.

5న జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - వినుకొండ : ఈనెల 5వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక హనుమాన్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని. మున్సిపల్ కమిషనర్ డిఈ వెంక య్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి. పాల్గొంటారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది. హాజరు కావాలని ఆయన కోరారు.

జొన్నలగడ్డ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట : మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో హెల్త్ సెంటర్ వద్ద 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ 7 ఆరోగ్య సేవలను మన ఇంటి దగ్గరే అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఈ 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం అందరూ ప్రత్యేకముగా రూరల్ నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం ముఖ్య నాయకులు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీ సీలు, సర్పంచ్‌లు, గ్రామ వైసీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వివిధ శాఖల ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి వైద్య సేవలు ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-బెల్లంకొండ : గ్రామాల్లో ప్రతిఒక్కరికి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల అభివృద్ధి అధికారి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పాపాయిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ చిమట మాధవి చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి టి.అముసుధర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ వైద్యాధికారులు స్త్రీ ప్రసూతి వైద్యురాలు సందీపిని, ఈఎన్‌టీ డాక్టర్ చంద్రబాబు, జనరల్ ఫిజీషియన్ సాయి కృష్ణ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆమ్ సుగర్ వైద్య సేవలు అందించారు. 399 మందికి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో చంద్రాజుపాలెం పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ వర్కర్లు, ఎంపీహెచ్‌ఏలు వైద్య సేవలు అందించారు.

ఎన్‌సీసీ-2023 నూతన అభ్యర్థుల ఎంపిక

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : మండల పరిధిలోని వింజనంపాడు వద్ద గల కిట్స్ కళాశాలలో ఎన్‌సీసీ-విభాగంలో 2023 సంవత్సరానికి గానూ నూతన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో 25(ఏ) బెటాలియన్ ఎన్‌సీసీ కమాండర్, లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్దు, సుబేదార్ మేజర్ విజయ్ మోహితె, హవాల్దర్ హరికృష్ణ, సుబేదార్ గురుమూర్తి పాల్గొని కళాశాలలోని అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలు నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల చైర్మన్ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు పాల్గొని ఎన్‌సీసీ ప్రోగ్రాంకు హాజరైన విద్యార్థులకు ఎన్‌సీసీ ప్రాముఖ్యత గురించి తెలుపుతూ, ప్రతిఒక్కరూ సేవా భావంతో మెలగాలని తెలిపారు.

జీజీహెచ్‌లో పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలలో భాగంగా గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లోని జనరల్ మెడిసిన్ వార్డులో రోగులు, సందర్శకులకు సోషల్ వెల్ఫేర్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఏకుల కిరణ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, జీజీహెచ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ జ్యోతి రత్నబాబు, మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయమాధవి, వైసీపీ గుంటూరు పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ స్వర్ణలత, వార్డు అధ్యక్షురాలు జొన్నలగడ్డ రత్నకుమారి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బంగాళాఖాతంలో కలవడం ఖాయం

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన సీఎం జగన్ రాష్ట్రానికి అవసరం లేదని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం పొన్నూరులో సామూహిక నిరసన దీక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువతకు గంజాయి, మద్యం అలవాటు చేసి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్‌తో పాటు నియోజకవర్గ స్థాయి టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన 25 కుటుంబాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : రాష్ట్రంలో సీఎం జగన్ పాలన, పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న మంచి పనులతో తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి వలసలు పెరిగాయి. పెదకూరపాడు మండలం రామాపురం గ్రామంలో సుమారు 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలనలో ప్రజలు గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి తేడా గమనిస్తున్నారన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతిఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అందరూ కలసికట్టుగా వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైసీపీలో చేరిన వారిలో గర్నెపూడి కోటేశ్వరరావు, గర్నెపూడి శాంతమ్మ, గర్నెపూడి కమలకుమారి, గర్నెపూడి కృపయ్య, గర్నెపూడి యశోద, గర్నెపూడి రవి పాల్గొన్నారు.

జగన్ జైలుకు వెళ్లడం ఖాయం..

పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : అంతిమ విజయం న్యాయం, ధర్మానుదేనని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా త్వరలో జైలు నుండి బయటకు వచ్చి ప్రజా దరణతో సీఎం అవటం ఖాయమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వినుకొండ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఈ నెల 9వ తారీకు వరకు రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని జీవి తెలిపారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన సాగుతున్న ప్రజా వ్యతిరేక వైసిపి పాలనను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజాక్షేత్రంలో పోరాడేందుకు టిడిపి సిద్ధమైందని తెలిపారు. 3.30 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న సైకో జగన్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని వివరించారు. మాచర్లలో దుర్మార్గపు పాలన సాగుతుందని, తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై పోలీసులు హత్యాయత్నం కేసు బనాయిం చడం దుర్మార్గమన్నారు. గొట్టిపాళ్ళ గ్రామంలో బిసి సామాజిక వర్గానికి చెందిన టిడిపి కార్యకర్తలపై వైసిపి గుండాలు హత్యాయత్నం చేసి గాయపరిస్తే చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు గాయాల పాలైన టిడిపి వర్గీలపై హత్యాయత్నం కేసులు బుక్ చేయటం చట్టవేరుద్ధమన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు అంతులేకుండా పోతుందని, అక్రమాలకు దౌర్జన్యాలకు దుర్మార్గాలకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన ఐపీఎస్ అధికారి పల్నాడు జిల్లా ఎస్పీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అసిస్టెంట్గా పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, ఈపూరు మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య, గన్నమనేని వెంకయ్య, రాపర్ల జగ్గారావు,నియోజక తెలుగు యువత అధ్యక్షులు బొడిపుడి శంకర్, బైలడుగు రామయ్య, మీసాల మురళీకృష్ణ యాదవ్,వేణు,చింతా గంగయ్య, మేదర మెట్ల అనిల్,కాశి, పోక వెంకట్రావు, బొట్లగుంట శ్రీనివాసరావు, బ్రహ్మనాయుడు, రాఘవయ్య, వెంకట్రావు, బసవయ్య, మోషే, అయినాల కోటేశ్వరావు, అంజయ్య, వెంకటరామయ్య, గుప్త వీరయ్య, కె.కోటేశ్వ రావు, దండే కోటేశ్వరావు, వీరాంజనేయులు, శ్రీనివా సరావు, గోవిందరాజులు, సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్, గ్రామ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ వినియోగదారుల సంఘం సభ్యురాలిగా రాణి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గికి చెందిన తిప్పాబత్తుల రాణి పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ వినియోగదారుల సంఘం సభ్యులుగా నియమితులయ్యారు. చైతన్య వినియోగదారుల సేవా సంఘం ప్రెసిడెంట్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా మహిళా కన్వీనర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్‌గా పనిచేస్తున్న రాణికీ జిల్లా వినియోగదారుల సంఘం విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియమించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. నాకు అప్పగించిన బాధ్యతను పూర్తి శ్రద్ధతో నిర్వహిస్తానని, జిల్లాలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013 కింద అమలు అవుతున్న అన్ని పథకాలను పరిశీలించి అవి సక్రమంగా అమలు అయ్యేలా చూసేందుకు, వాటిలోని లోటుపాట్లను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

చంద్రబాబు, బ్రహ్మారెడ్డిలపై అక్రమ కేసులకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-దుర్గి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బ్రహ్మారెడ్డిలపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ కుర్రి శివారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాచర్ల భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రిలే నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. దుర్గికి చెందిన పార్టీ శ్రేణులు సూరె క్రిష్ణ, సుంకర శ్రీను, సూరె సురేష్, పగడాల చెన్నా, మొగిలి పుల్లయ్య, మేకల హరి, సింగు నాగేశ్వరరావు, పసుమర్తి బుజ్జి రిలే నిరాహార దీక్షలో పాల్గొని టీడీపీ నేతలు, శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులు తొలిగించాలని, చంద్రబాబును విడుదల చేయాలని, రాజకీయ కక్షపూరిత చర్యలు మానుకోవాలన్నారు.

అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-అమరావతి : పేద, ధనిక తేడా లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. డాక్టర్లను, సిబ్బందిని పలకరించి.. వైద్య పరీక్షలతో పాటు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపులు నిర్వహించి స్పెషలిస్టు డాక్టర్లతో వైద్యపరీక్షలు, అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. 66 రకాల వైద్యపరీక్షలతో పాటు 108 రకాల మందులు కూడా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - వినుకొండ : జిల్లా ఎస్.పి రవి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని నరసరావుపేట డిఎస్పీ మహేష్ తెలిపారు. వినుకొండ పట్టణ సమీపంలోని మార్కాపురం రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను సి.ఐలు సాంబశివరావు, సుధాకర్‌లతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా వినుకొండ మండలంలోని అందుగుల కొత్తపాలెం నుండి విటంరాజుపల్లి వరకు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతుండటంతో రెడ్ జోన్‌గా గుర్తించి బారికేడులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.

పోరాడుదాం... కుట్రలను ఛేదిద్దాం

విశాలాంధ్ర-రెంటచింతల : శాంతియుత పోరాటంతో వైసీపీ ప్రభుత్వ కుట్ర లను ఛేదిద్దామని మండల టీడీపీ నేతలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేసే పన్నాగాన్ని నిరసిస్తూ మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బుధవారం మాచర్లకు తరలివెళ్లి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. మరో నేత గొంటు సుమంత్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసులు, వైసీపీ నేతలపై నామమాత్రపు కేసులు నమోదు చేయటం రాజకీయ కక్ష సాధింపుల్లో భాగ మని, పోలీసులు అధికార పక్షానికి ఒకలా, ప్రతిపక్షానికి మరోలా వ్యవహరించటం శోచనీయమన్నారు. రిలే దీక్షల్లో మండల టీడీపీ సీనియర్ నేత దండే శివయ్య, మద్రి రాజ్ కుమార్, రామకృష్ణ, నారాయణపురం శ్రీను పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న ఆశయం

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే కాకుండా సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలనే ఆశయముతో ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకురావడం జరిగిందని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో కె.సమతావాణి మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో వైద్య శిబిరం జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ అరిగెల గోవిందమ్మ ఏడుకొండలు, కొత్తా వెంకటేశ్వర్లు, జానికీ రామ్, శ్యామరాజుపురం సర్పంచ్ గురుమూర్తి, హెల్త్ సూపర్‌వైజర్ రహమాన్, ఈవోపీఆర్డి గుప్తా, సెక్రటరీలు టి.శివకుమార్, వై.వెంకటేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-మేడికొండూరు : రాష్ట్రంలో ఒక పండగ వాతావరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం మంగళగిరిపాడులో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 10,032 సచివాలయాల్లో 10,574 క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా క్యాంపులను ఆయన సందర్శిం చారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పసి కందును తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం అపహరణకు గురైన 8 రోజుల పసి కందును 12 గంటల్లో పోలీసులు ఛేధించి తల్లితండ్రులకు అప్పగించామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం కాన్పుల వార్డు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన అడిషనల్ ఎస్పీ కలిసి మాట్లాడారు. ప్రసూతి వార్డు నుంచి మంగళవారం సాయంత్రం మూడు నాలుగు గంటల మధ్య పాత గుంటూరుకు చెందిన రోషని, రబ్బానీ తనయ 8 రోజుల పసి కందును గుర్తు తెలియని మహిళా అపహరించింది. గత నెల 26వ తేదీన జీజీహెచ్‌కి వచ్చారు. అదే రోజు ఆపరేషన్ చేయడంతో ఆడ పిల్లకు జన్మనించారని, తల్లి నిద్రపోతున్న సమయంలో మహిళా చాకచక్యంగా పసి కందును అపహరించిందన్నారు. ఈ కేసును ఆసుపత్రి వర్గాలు, పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేశారు. పసి కందు ఆసుపత్రి నుంచి నేరుగా ఆటో ఎక్కి మార్కెట్ సెంటర్ బస్‌స్టాండ్ వద్ద బస్సు ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. కొత్తపేట సీఐతో పాటు మూడు బృందలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారని, చివరకు నరసరావుపేట మండలం ఉప్పలపాడు వద్ద చిన్నారి ఉన్నట్లు పోలీసులు గుర్తించి నిందితురాలుతో పాటు చిన్నారిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి బేబీని సురక్షితంగా తీసుకొచ్చినట్లు తెలిపారు.

21వ రోజు రిలే దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వైష్ణవి కళ్యాణ మండపం ప్రక్కన ఉన్న ప్రైవేటు స్థలంలో గత 21 రోజులుగా జరుగుతున్న రిలే దీక్షలో బుధవారం 21వ రోజు నిరసన రిలే దీక్షలో కూర్చున్న మంగళగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఐ టీడీపీ సభ్యులు, 27వ వార్డు తెలుగు మహిళలకు సంఘీభావం తెలియజేస్తూ టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షా పథకం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి బుధవారం పిడుగురాళ్ళ నగరపాలక పరిధిలో భవనాసి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షా పథక అమలును క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బందితో మాట్లాడుతూ పథక అమలులో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పేషెంట్లకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అని వివిరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సేవలు పొందుతున్న పలువురు పేషెంట్లతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలు గురంచి అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా, సిబ్బంది సహకరిస్తున్నారా తదితర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, వైద్య శాఖ సిబ్బంది, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తులకు అండగా ఎమ్మెల్యే ఆర్కే

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి కృష్ణనగర్‌లోని డోలాస్ నగర్‌కు చెందిన అంబటి అరుణకుమారి, గాంధీ నగర్‌కు చెందిన దమ్ము వెంకటలక్ష్మి, నులకపేటకు చెందిన షేక్ రసూల్, ప్రకాష్ నగర్‌కి చెందిన పులి శామ్యూల్, శివ దుర్గాపురానికి చెందిన షేక్ జుబేద అద్దెకి బండ్లు తీసుకొని టిఫిన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. అలాగే డొలాస్ నగర్‌కి చెందిన ఇసుకపల్లి దిబ్బయ్య రిక్షా బండితో సిమెంట్ బస్తాలు తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి చిరు వ్యాపారానికి సరైన సదుపాయం లేదన్న విషయాన్ని స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన వారికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో బుధవారం 5 టిఫిన్ బండ్లను, ఒక రిక్షా బండిని గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజ్ చేతుల మీదగా అందచేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీలగ పెదగాలయ్య, చిన్నపోతుల దుర్గారావు, షేక్ సుభాని, మహిళా నాయకురాలు పప్పీ, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ : ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యతిస్తుందని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ సాయిబాబా కళ్యాణమందిరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, యార్డు చైర్మన్ చెమట పూర్ణచంద్రరావు, వైసీపీ నాయకులు బెజ్జం సాయి ప్రసాద్, కె.జగన్, తోకల నరసింహారావు పాల్గొన్నారు.

మహిళల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-సత్తెనపల్లి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో కన్నా ఆదేశాల మేరకు బుధవారం తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్ష శిబిరాన్ని పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కక్ష కట్టి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపిందన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర-అచ్చంపేట : మండల పరిధిలోని చామ్రు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి పది కుటుంబాలు బుధవారం చేరాయి. శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ ఒక్క ఆధారం కూడా లేకుండా నిజాయితీగల మాజీ సీఎం నారా చంద్రబాబుని నిర్బంధించి 26 రోజులు జైల్లో ఉంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి మొక్కపాటి గిరిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు, కొనకంచి యజ్ఞప్రసాద్, పుచ్చకాయ వెంకట్రావు, నందిగం నాగేశ్వరరావు, మండల పరిశీలకులు బత్తుల వెంకటరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పొన్నేకంటి రవి, పవన్ పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబాబాద్, షేక్ కాసుల, తిరువాయిపాటి ఆంజనేయులు, వెనిగళ్ళ కోటయ్య, రాయిడి సాంబశివుడు, యడ్లపల్లి బుచ్చిబాబు, పసుపులేటి పాపిరెడ్డి, తాళ్లూరు సుబ్బారావు, చిమట శ్రీనివాసరావు, పాడిబండ్ల వెంకటేశ్వర్లు, కుంభ శ్రీనివాసరావు, కోట చంటి, సందెపోగు కిరణ్, పటాన్ గాలి షా, బోదెల సామి రెడ్డి, పుచ్చకాయ వెంకట్రావు, కొమ్మ వారపు దెబ్బయ్య, చిర్రా జకరయ్య, మేకల హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల అన్యాక్రాంతం ఆపండి

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని అధికార పార్టీ నాయకులు వందలాది ఎకరాల భూములను ఆక్రమిస్తున్నారని, వారి దౌర్జన్యాలను నిరోధించాలని యడ్లపాడు మండల టీడీపీ నాయకులు కుర్రా అప్పారావు, పోపూరి రాఘవయ్య, పారా హరిబాబు, గోనుగుంట్ల శివ, ముద్దన నాగేశ్వరరావు తదితరులు బుధవారం యడ్లపాడు తహశీల్దార్‌కు ఒక వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల నిర్వహించిన రీ సర్వేలోని లొసుగుల ఆధారంగా, అసైన్డ్, చుక్కల భూములు తదితర భూములను అధికార పార్టీ నాయకులు తమ పేర్లపై మార్చు కుంటు న్నారని వివరించారు. వంకాయపాడు తదితర గ్రామాల్లో అపారంగా ఉన్న ప్రభుత్వ భూములను దౌర్జన్య పూరితంగా ఆక్రమిస్తున్నారని, సదరు వివరాలను అందచేశారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పిడుగుపాటుతో మృతి చెందిన అమీర్, ఆరోగ్యం కుటుంబాలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-నరసరావుపేట : చిలకలూరిపేట నుంచి నరసరావుపేటకు వస్తున్న సమయంలో మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన నరసరావుపేట పట్టణానికి చెందిన అమీర్, రాయపాడు గ్రామానికి చెందిన ఆరోగ్యం కుటుంబా లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి మట్టి ఖర్చుల కోసం రూ.10 వేలు చొప్పున రెండు కుటుంబాల సభ్యులకు అందజేశారు. అకాల వర్షం, పిడుగులు పడే సమయంలో రైతులు, రైతు కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సూచించారు. పిడుగుపాటుతో మృతి చెందిన అమీర్, ఆరోగ్యం కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసులు పెట్టేది... పెట్టించేది పోలీసులే

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అంగళ్లు ఘటనలో రాష్ట్ర పోలీసులు పెట్టిన కేసులు, మోపిన అభియోగాలే వారి ఉద్దేశాల్ని యావత్ దేశానికి తెలియజేశాయని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. అక్రమ కేసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని వైసీపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పోలీసులతో దాడి చేయించి, తిరిగి ఆ పోలీసులకు గాయాలయ్యాయని కేసు పెట్టారని.. కేసులు పెట్టేది పెట్టించేది కూడా పోలీసులే అని మండిపడ్డారు. చివరకు సాక్షులుగా కూడా పోలీసులనే పెడుతున్నారని.. ఇది మేం అంటున్న మాట కాదని. అంగళ్లు కేసులో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిళ్లను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానమే చెప్పిన సంగతి అని వ్యాఖ్యానించారు. మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపైనా ఇదే రీతిలో కొంతకాలంగా ప్రభు త్వం, పోలీ సులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, ఆ ప్రాంతం లో వారికి రాజకీయంగా ఎదురు లేకుండా చూసుకోవాలన కుట్రలు పన్నుతున్నారని ఆక్షేపించారు. ఎప్పుడో ఆగస్టు 30న గొడవలు జరిగితే ఇప్పుడు బ్రహ్మారెడ్డిపై కేసులు పెట్టడమే వారి ఉద్దేశాన్ని తెలియజేస్తోందని అన్నారు.

Change of name

I, **THANDA CHINA SAIDA SAHEB, S/o.T.NAGUL MEERA,** R/o. D.No:7-97, Vinukonda Road, Karampudi (Vil& Md), Palnadu Dist.,A.P. have changed my name to **THANDA CHINA SAIDA,S/o.THANDA NAGUL MEERA**, By **THANDA CHINA SAIDA.**

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు షేక్ రఫీ, S/O. జాఫర్ వలి, R/o. కోటనాల్ప బజార్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు వినుకొండ గ్రామ సర్వే **నం.375, 376, 378** నందు **93.65** చదరపు గజముల ఖాళీ స్థలం యొక్క లింక్ దస్తావేజు వినుకొండ సబ్-రిజిస్ట్రార్ **నం.3197/2016 తేది. 04-06-2016**ను ఫొటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో గురజాల పట్టణం లోని బస్-స్టాండ్ సెంటర్ నందు **ది.25-09-2023**న పోగొట్టుకోపడమైనది, మా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికిననూ దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు **నం.3197/2016 తేది.04.06.2016** ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటుసు వారి మొబైల్ **(9908915433)** ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్
అడ్వకేట్, కొత్తపేట, వినుకొండ.
సెల్: 9030214799
వినుకొండ, 04-10-2023

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల చెంతకే వైద్యం

విశాలాంధ్ర-అద్దంకి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల చెంతకే వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కృష్ణచైతన్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

పశుగ్రాసం నోట్లో పెట్టుకొని వినూత్నంగా నిరసన

విశాలాంధ్ర-అద్దంకి : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని ఖండిస్తూ బాబుకు తోడుగా. ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలలో భాగంగా బుధవారం 22 వరోజు పట్టణ తెదేపా ఆధ్వర్యంలో నేతలు నిరాహారదీక్షలలో కూర్చున్నారు. అరెస్టును ఖండిస్తూ కళ్ళకు గంతలు కట్టుకుని పశుగ్రాసం నోట్లో పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని చీరాల ఒకటవ పట్టణ ఇంచార్జి సిఐ సోమశేఖర్ అన్నారు. చీరాల భారతి డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు డైరెక్టర్ మన్నేపల్లి బ్రహ్మయ్య అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోని ఉన్నతంగా రాణించాలన్నారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించి మంచి భవిష్యత్తుని నిర్మించుకునేందుకు సరైన సమయమన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లి సమాజానికి మంచి చేయాలని సూచించారు. విద్యార్థులు నేటి సమాజంలో రాణించాలంటే సాంకేతిక రంగంలో నైపుణ్యం సాధించాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు సీఐ రోశయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేజర్ తోట రోశయ్య,టి భూపేంద్ర, ఎం.బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ జయ శంకర ప్రసాద్,అధ్యాపకులు అనురాధ, సంజీవ కుమార్, రమేష్,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరికీ 7 ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేస్తూ అవసరమైన వారికి వైద్య సేవలను అందిస్తున్నట్లు నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. నియోజకవర్గంలోని కొత్తపేట- 3, గవినివారి పాలెం- 1 సచివాలయంల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు డెబోర, షేక్ సత్తార్, మెడికల్ ఆఫీసర్ శాంసన్, శ్రీదేవి, ఎంపీడీఓ నేతాజీ, రూతమ్మ, తహశీల్దార్ ప్రభాకరరావు, ఏపీఎం సుబ్బారావు, శ్రీనివాసరావు, సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంఖుస్థాపన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని పిట్టువారిపాలెం పంచాయితీ పరిధిలోని బుర్లవారిపాలెం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 18 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో గుర్తించిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ల సాంబశివరావు, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, పిట్టు పోలయ్య, గవిని యానాదిరావు, గవిని నారాయణ, దేవరపల్లి అబ్రహం, మల్లారపు ఏసురత్నం, బోయిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - చీరాల : మెట్ల సాంబశివరావు మృతి టీడీపీకి తీరని లోటని ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత అన్నారు.నూలుమిల్లు సెంటర్ కి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మెట్ల సాంబశివరావు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి సజ్జా హేమలత నివాళులర్పించారు. ఈ సందర్భంగా సజ్జా హేమలత మాట్లాడుతూ టిడిపికి కార్యకర్తలే కొండంత బలమని టీడీపీ గెలుపు కోసం కృషి చేసేది వారేనన్నారు. టిడిపి సీనియర్ కార్యకర్త మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో కర్ణ శ్రీనివాస్,వోలుకుల అయ్యప్ప,బండారు విజయ్ కుమార్,పృథ్వి వెంకట సుబ్బారావు,బట్ట వెంకటేశ్వరరావు,కర్పూరపు. బుజ్జి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే అక్రమ కేసులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలన గురించి, అసమర్థ విధానాలను గురించి తమ అధినేత నారా చంద్రబాబునాయుడు వివరిస్తుంటే వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి రిమాండుకు పంపారని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో తెదేపా నూతన కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 22వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. నియోజక వర్గంలోని కాపూరివారిపాలెం, అణుమల్లి పేట తెదేపా నాయకులు, మహిళలు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు, నూతన పరిశ్రమలను ప్రోత్సహించడానికి బంగారు తివాచి పరచి స్వాగతం పలుకుతోందని శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని బొద్దువానిపాలెం గ్రామంలో శర్వాణి బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ స్థాపనకు శంఖు స్థాపనను వర్చువల్ విధానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ స్పందన హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేస్రీ క్రిస్టినా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శర్వాణి బయోఫియల్ పరిశ్రమ జిల్లాకి తలమానికంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ. 220 కోట్ల స్థాపితం అవుతున్న పరిశ్రమ ద్వారా నేరుగా 200 మంది పరోక్షంగా మరో 100 మందికి ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.తినడానికి వీలులేని నూకలు, తడిసిన, విరిగిన ధాన్యం, మొక్కజొన్న ముడిపదార్థాలుగా పరిశ్రమ నిర్వహించబడుతుందని తద్వారా ఈ ప్రాంత రైతులందరికీ గిట్టుబాటు ధర లభించనున్నదని 200 కిలో లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తుందన్నారు. రోజుకి 530 టన్నుల మొక్కజొన్న, 444 టన్నుల నూకలు, తడిసిన బియ్యం, తినడానికి వీలు లేని నూకలు ముడిపదార్థములుగా అవసరమన్నారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ 50 కిలోమీటర్ల పరిసరాలలో మొక్కజొన్న రైతులకు, రైసుమిల్లర్లకు మేలు జరుగుతుందని తెలిపారు. పరిశ్రమ ఉత్పత్తి చేయు ఇథనాల్‌కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున పరిశ్రమ లాభాలను ఆర్జించి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలి

మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - వేమూరు : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషిసల్పాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలియజేశారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం పై పార్టీ నాయకులు, గృహసారథులు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు కలిసి ప్రతిరోజు కొన్ని కుటుంబాలను సందర్శించాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనితీరును వివరించాలన్నారు .రాత్రి సమయాల్లో ప్రధాన కూడళ్లలో సమావేశాలు పెట్టి ప్రభుత్వ పనితీరు వివరించాలని, జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా రావాలనే విధానంలో వారికి వివరించాలని సూచించారు. తన పట్ల కొందరికి వ్యతిరేకన భావన ఉన్న అవి పక్కన పెట్టి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ విధంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా పార్టీ కార్యక్రమాలను వివరించారు,. సమావేశంలో వేమూరు కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు బొల్లి ముంత ఏడుకొండలు, ఎంపీపీ ఎల్ల మాటి మోహన్రావు మాజీ ఎంపీపీలు బొలిశెట్టి ప్రభాకర్ రావు దాసరి ముత్తయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గాజులు మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష,పార్టీ నాయకులు అయినాల సుబ్బారావు మురాల రాంబాబు, దున్న మేరస్‌బాబు, ఎల్ల మాటి సుధాకర్ పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారు

- నక్కా ఆనదబాబు

విశాలాంధ్ర - వేమూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల్లో వస్తున్న సానుభూతిని, చర్చను దారి మళ్లించడానికి మాజీ మంత్రి బండారు శ్రీనివాసరావు అరెస్టు చేశారని మాజీమంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం వేమూరు పార్టీ కార్యాలయంలో జరిగిన రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి లబ్ధి పొందాలని చూస్తున్నారని, తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రజలు మీ అరాచకాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కేవలం రాజకీయ కక్షతోనే, చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించారని ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు చూపలేక పోయారన్నారు. చంద్రబాబు నాయుడు జైలు నుంచి వచ్చేవరకు ఈ దీక్షలు కొనసాగుతాయని,, అదేవిధంగా పార్టీ శ్రేణులు, వైసిపి ప్రభుత్వం అరాచకాలను కూడా ప్రజలకు వివరించాలని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ, శివారెడ్డి, ఎలవర్తి బ్రహ్మం, గోపాలంసుబ్బారావు, తూనుగుంట్ల సాయిబాబా, ఊసా రాజేష్,, కోగంటి శ్రీనివాసరావు, ఎలవర్తి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో యువకుడి హత్య

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన యువకుడి హత్య కలకలం రేపింది. పట్టణంలోని అరవపల్లి స్మశాన వాటిక రోడ్డులో యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. మద్యం మత్తులో తోటి స్నేహితుడు విచక్షణ రహితంగా పొడిచి చంపినట్లు తెలుస్తోంది. పట్టణ సిఐ నజీర్ బేగ్ కథనం ప్రకారం పట్టణంలోని 24 వార్డుకు చెందిన మేక రాములు, నాగమణి దంపతుల కుమారుడు సాయి(23), హత్యకు గురైయ్యాడు. సాయికి అతని స్నేహితుడు హర్షకు మధ్య మూడు నెలల క్రితం చిన్న గొడవ జరిగినట్లు సమాచారం ఉందన్నారు. నిందితుడుగా భావిస్తున్న హర్ష (బ్లేడ్ హర్ష) పట్టణంలోని జగనన్న కాలనీలో నివాసముంటునట్లు తెలిసిందన్నారు. హత్యకు పాత కక్షలు కారణం కావచ్చు అనే అను మానం వ్యక్తం చేశారు. నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నట్లను పట్టణ సిఐ నజీర్ బేగ్ చెప్పారు.

వైసీపీ రాక్షస పాలనను అంతమొందిస్తాం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : రాబోవు రోజుల్లో వైసీపీ రాక్షస పాలనను అంతమొందించాలని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబు గారికి తోడుగా ఒక నియంత పై పోరాటం మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వేగేశన నరేంద్ర వర్మతో పాటు జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి బండారు హుస్సేన్ రావు సంఘీభావం తెలిపారు. వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, భూముల పంపిణీ, మహిళలకు సమాన హక్కులు లాంటి అనేక పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణం, భారీగా పక్కా ఇళ్ల నిర్మాణం, విదేశీ విద్య ఏర్పాటు లాంటి పథకాలతో చంద్రబాబు ప్రజాభిమానం పొందారని తెలిపారు. జనసేన హుస్సేన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి రాబోయే రోజుల్లో వైసిపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు నీతి, నిజాయితీ కలిగిన వ్యక్తి అలాంటి వ్యక్తిని నేడు కక్ష పూరితంగానే ఎటువంటి ఆధారాలు లేని కేసు పెట్టి జైలుకు పంపారు. ప్రజలందరూ గమనిస్తున్నారని వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఘన విజయం సాధిస్తుందన్నారు.

కుల జనగణన చేయటం హర్షణీయం

- మేధా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల : 92 ఏళ్ల తర్వాత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఎంతో సాహసోపేతంగా ఆరు నెలల్లో ప్రత్యర్థి వర్గాలు కోర్టు కేసుల ద్వారా అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ ఎంతో సమన్వయంతో అనేక వ్యయప్రయాసల కోర్చి కుల జనగణన పూర్తి చేయడమే కాకుండా అక్టోబర్ రెండో తారీకు గాంధీ జయంతి రోజున విడుదల చేయటం చాలా హర్షణీయమని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేదా శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్,నితీష్ కుమార్ తేజస్వి యాదవ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ రాష్ట్ర నాయకుడు ఎనుముల భాస్కర్ గౌడ్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు ఉప్పాల మురళి గౌడ్ ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నక్కల రాంబాబు, రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ యుటిఎఫ్ నాయకుడు రతన్ రాజు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగి భాస్కరరావు, బహుజన టీచర్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు గడ్డం ఏలియా, సీనియర్ బీసీ నాయకులు తోట నాగేశ్వరరావు, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, మాజీ సైనిక సంక్షేమ సంఘ మాజీ కార్యదర్శి తోట దుర్గారావు, మైనార్టీ నాయకులు నాగూర్, బీసీ నాయకులు గవిని కోటేశ్వరరావు, చిట్టిబాబు, బాపట్ల పడమర సత్రం గ్రామ పెద్ద కొమ్మనబోయిన ఫణి, యాదవ సంఘ నాయకులు బాబురావు తదితరులున్నారు.

ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుధవారం మండలంలోని జీఎస్‌పాలెంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల చెంతకే వైద్యం, ఆరోగ్య సేవలు అంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతో పాటు మరో ఇద్దరు స్పెషలిస్టులైన వైద్యుల ఆధ్వర్యంలో వైద్య సిబ్బం క్యాంపు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషమాంబ, డిఎల్‌డిఓ సువార్త,ఈఓపిఆర్డి పద్మజ, చందోలు పిఎస్ సి వైద్యులు లీలా కాంత్, నరసింహారావు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రశాంతి, అంగన్వాడి సూపర్వైజర్ అరుణకుమారి, ఎంఈఓ వెంకటేశ్వరరావు, మండలం ఎంపీపీ షేక్ బాజీ, వైస్ ఎంపీపీ రామరాజు, సర్పంచ్ మాధవరావు, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, దేవేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాలు సంఘటితమై రాజ్యాధికారం సాధించాలి

- దళిత సంఘాలు ప్రచారాలు మాని సమస్యల పరిష్కారం కోసం పని చేయాలి
- నా జాతి జోలికి వస్తే తాటతీస్తా
- ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఉన్న దళిత సంఘాలన్నీ సంఘటితమై రాజ్యాధికారం సాధించటమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లాలోని దళిత సంఘాల జేఏసి ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ భవన్‌లో దళితుల ఆత్మీయ సదస్సు అంటరానితన నిర్మూలన పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల మంది దళితులున్నారని బాపట్ల చీరాల పట్టణాలు దళిత ఉద్యమాలకు నాంది పలికిన చరిత్ర కల్గి ఉన్నాయన్నారు. జిల్లాలో అత్యధిక ఓటర్లుగా ఉన్న దళితులంతా తనకు అండగా ఉంటే ఇక్కడ నుండే ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేసి చూపిస్తానని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళితులకు స్వేచ్ఛ, సమానత్వం, అన్నిరంగాలలో ఉన్నతంగా మనిషి మనిషిగా బ్రతికే విధంగా చేశారన్నారు. దళిత సంఘాలు అన్నీ ప్రచారం చేసుకోని మెప్పు పొందటం మానుకుని దళితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఏ సమయంలోనైనా పూర్తిగా నా సహకారం ఉంటుందని బరోసా ఇచ్చారు. రాజ్యాధికారం దిశా పయనించేలా ఉండాలని బానిసలుగా బ్రతకుండా రాజుల్లా బ్రతకుదాం అని చెప్పారు. దళిత సంఘాల ప్రతినిధులుగా ఏం చేస్తున్నామనేది ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో అంబేద్కర్ విగ్రహం పెడుతున్నా మన రాష్ట్రంలో మాత్రం ఎన్నో అడ్డుకులు వస్తున్నాయన్నారు. చెరుకుపల్లిలో అంబేద్కర్ విగ్రహ సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెంలో దళిత యువకుడిపై దాడి విషయంలో పోలీసుల వైఖరిని ఆయన తప్పుపట్టారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల గురించి ఆయన ఆరా తీశారు. ప్రజల సమస్యలను వినతిపత్రాల ద్వారా తెలుసుకున్నారు. దళిత నాయకులు కంచర్ల చిట్టిబాబు, శీలం రోజన్ బాబు, కాగిత కోటేశ్వరరావు, డాక్టర్ ఆదే బుజ్జి, తిరువీధుల శంకరప్రసాద్, దాసరి లక్ష్మీ, మండే విజయ్ కుమార్, మందపాటి పరమానందకుమార్, మల్లెల వెంకట్రావు, గుదే రాజారావు, దాసరి యేసుదాసు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - కొల్లూరు : అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడుతున్న వ్యక్తిని కొల్లూరు పోలీసులు అరెస్టు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొల్లూరు మండల పరిధిలోని ఈపూరులో శివయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నాడని అందిన సమాచారంతో కొల్లూరు ఎస్‌ఐ జి. రాజ్యలక్ష్మి సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. దాడుల్లో 61 క్వార్టరు సీసాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. రూ. 12, 200 విలువైన మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

అణిచివేతలు అధికమైతే తిరుగుబాటు అనివార్యం

ఎమ్మెల్యే అనగాని

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి వస్తున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. అణిచివేతలు అధికమైతే తిరుగుబాటు అనివార్యమవుతుందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మేము సైతం బాబుతో దీక్షలలో భాగంగా బుధవారం 21వ రోజు దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజలంతా చంద్రబాబు త్వరగా విడుదలై, ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నట్లు చెప్పారు. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. రాక్షస సైకో పాలనలో రాష్ట్రం 35 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని ఆరోపించారు. భావితరాల భవిష్యత్తుకు ఏమాత్రం పునాదులు వేయకుండా యువకుల జీవితాలు నాశనం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి మాటే లేదు రాజధాని ఊసే లేదు ఆంధ్రులకు రాజధాని ఎక్కడో కూడా తెలియని పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రజలను ఆస్తులు సైతం నాయకులు లాక్కునే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎటు చూసినా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, కేసులతో రాష్ట్ర ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని భయానక పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని ధ్వజమెత్తారు. టిడిపి జనసేన పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ అధికార దుర్వినియోగానికి వైసీపీ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీలపై అధికారపక్షం చేస్తున్న మాటల దాడులపై పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. బండారు సత్యనారాయణ మూర్తి అరెస్టును ఖండించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాలగమనంలో అనేక మార్పులు వస్తాయని పోలీసులు జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. అరాచక పాలన సాగిస్తూ అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్మోహన్ రెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ ప్రజల్లోకి అబద్ధపు ప్రచారాలు చేసేందుకు ప్రయత్నాలు మొదలెట్టారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, నాయకులు జీవి నాగేశ్వరావు, కొలసాని రాము, వెనిగళ్ళ సుబ్రమణ్యం, టిడిపి లీగ సెల్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. బుధవారం మండలంలోని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం జగనన్న సురక్ష కిట్స్‌ను కలెక్టర్ పి.రంజిత్ బాషా,బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడికి ప్రభుదేవ స్వాగతం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు జోగి ప్రభుదేవా బుధవారం బాపట్ల హోలీక్రాస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత సంఘాల ఆద్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చిన చైర్మన్‌ను ప్రభుదేవా పూలమాల వేసి స్వాగతం పలికారు. ప్రభుదేవాతో పాటు దాసరి సువర్ణ రాజు అట్లూరి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

వై ఏపీ నీడ్ జగన్ శిక్షణలో 'ఆమంచి'

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలం తను బొద్దువారిపాలెం గ్రామంలోని కెనాల్ .మస్తాన్ రెడ్డి కళ్యాణ మండపము నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి సంభంధించిన శిక్షణ తరగతులు సదస్సులో నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి మండల జడ్పిటిసి చుండి లక్ష్మీనారాయణమ్మ, మండల కన్వీనర్ షేక్ శ్రీనివాసరావు, తనుబొద్ధి వారి పాలెం గ్రామ సర్పంచ్ చల్లా అన్నపూర్ణమ్మ, మాజీ సర్పంచ్ తనుబొద్దు వీరారెడ్డి, మండల సీనియర్ నాయకులు మువ్వల రాంబాబు, మాజీ యం.పి.పి దొడ్డా బ్రహ్మం, మండల జెసిఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, చవిటివారి పాలెం వైసిపి నాయకులు గనిపి శెట్టి వెంకట్రావు, చల్లా కోటిరెడ్డి, తనుబొద్ధి మస్తాన్ రెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళ కానిస్టేబుల్ త్రివేణికి శ్రీమంతం

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని ఇంకొల్లు పోలీస్ స్టేషన్లఓ మహిళ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.త్రివేణికి్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సాయంత్రం చీరాల డిఎస్పి ఎస్.ప్రసాద్‌రావు, ఇంకొల్లు సీఐ వి.సూర్యనారాయణరావు, ఎస్సై షేక్.నాయబ్ రసూల్ సమక్షంలో స్టేషన్ సిబ్బంది, గ్రామ సచివాలయ మహిళ పోలీసులు సంప్రాయాదాయ బద్దంగా శ్రీమంతం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒకచోట పనిచేసే పోలీస్ సిబ్బంది అందరు ఒక కుటుంబంలాగ కలిసి మెలిగితే పనితీరు మెరుగు పడుతుందన్నారు. తోటి మహిళ కానిస్టేబుల్‌కు శ్రీమంతం నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇంకొల్లు సీఐ వి.సూర్యనారాయణరావు మాట్లాడుతూ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ ఒకే కుటుంబంలాగా ఐక్యమత్యంతో ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్చూరు, చిన్నగంజాం ఎస్సైలు ఇంకొల్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా విభాగంలో అబ్రహాం వెస్లీ సొపాటికి డాక్టరేట్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఆంధ్ర లూథరన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్తేర్ సునీలా మాదాసు పర్యవేక్షణలో సెకండరీ స్కూల్ విద్యార్థులలో విద్యాపరమైన విజయంకు సంబంధించి విద్యాపరమైన ఒత్తిడి, విద్యా సర్దుబాటుబీళి అబ్రహాం వెస్లీ సొపాటి నిర్వహించిన పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు.గతంలో 2021వ సంవత్సరంలో మండలంలోని సంగుపాలెం గ్రామం నుంచి డాక్టర్ అబ్రహాం వెస్లీ సతీమణి డాక్టర్ గ్లోరి యానెట్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టరేట్ పొందారు.దంపతులు ఇరువురు డాక్టరేట్‌లు పొందటం పట్ల మండలంలోని సంగుపాలెం గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో డాక్టరేట్ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

ప్రజల ఆరోగ్య భద్రతే సీఎం జగన్ ధ్యేయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజల ఆరోగ్య భద్రతే సీఎం వైఎస్ జగన్ ధ్యేయం అని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు అన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం అయన ప్రారంభించి మాట్లాడారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు మరో సువర్ణాధ్యాయమని చెప్పారు. ప్రతి పేదవాడు అనారోగ్యం కారణంగా అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఆరోగ్య శ్రీలో ఎన్నో వేల రకాల జబ్బులకు వైద్యం చేసే విధంగా పథకాన్ని బలోపేతం చేశారన్నారు. పేదవారు ఎలాంటి పరిస్థితుల్లోను అనారోగ్యం భారిన పడకూడదనే ఉద్దేశంతో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ అమల్లోకి తెచ్చారని చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాజర్‌ఖాన్, సీడీపీఓ అనసూయ, ఈవోపీఆర్డీ సునీత, సర్పంచ్ పోలేరమ్మ, స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం ఎంపీడీవో సిహెచ్ కృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేమవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మెడికల్ క్యాంపును ఎంపీడీవో పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని గ్రామస్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సురక్ష క్యాంపులో నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తాసిల్దార్ రవిబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు ఆరోగ్యవర ప్రాధాయన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు,ఉచితంగా మందులు పంపిణీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.